# జనపదం
J A N A P A D H A M

హైదరాబాద్ | సోమవారం 30 సెప్టెంబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 113

తెలుగు దినపత్రిక




# తుగ్లక్.. రేవంత్..

## సామాన్యులవి కాదు.. ముందు నీ ఇల్లు కూల్చు..

## కుంటలో ఉన్నదని మర్చావా..

## బలిసినోడికి ఒక న్యాయం... పేదోడికి ఒక న్యాయమా..?

## ధ్వజమెత్తిన మాజీ మంత్రి హరీశ్ రావు

## హైడ్రా కూల్చివేతల ప్రాంతాల్లో పర్యటించిన బీఆర్ఎస్ నేతలు

**జనపదం, హైదరాబాద్ సిటీ**

అందరికి ఒక న్యాయమే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తే ముందుగా ఆయన తన ఇల్లును కూల్చాలని మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. కొడంగల్‌లో ఆయన ఇల్లు కుంటలోనే ఉందన్నారు. దమ్ముంటే రేవంత్ దానిని కూలగొట్టాలని డిమాండ్ చేశారు. బలిసినోడికి ఓ న్యాయం..? పేదోడికి ఓ న్యాయమా..? అని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని హైడ్రా కూల్చివేతల ప్రాంతాల్లో ఆదివారం హరీశ్ రావు నేతృత్వంలో పలువురు బీఆర్ఎస్ నేతలు పర్యటించి బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మూసీ పరివాహక బాధితుల ఇళ్లను ప్రభుత్వం ముట్టుకోకుండా బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. మీ ఇళ్లకు తమ ప్రాణాలు అడ్డువేసైనా అడ్డుకుంటామన్నారు. రేవంత్ సర్కార్ కు రోజులు దగ్గర పడ్డాయని, అందుకే తుగ్లక్ నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి ఆయన నగర శివారు ప్రాంతాల్లోని బండ్లగూడ జాగీర్, హైదర్‌షాకోట్, గంధంగూడ ప్రాంతాల్లో ఇళ్లను పరిశీలించారు. ......(తరువాయి 4లో)





# పితలాటకం..?

## రెడ్ మార్కింగ్ కు రెడ్డి సర్కార్ బ్రేక్..

| హైడ్రా చర్యలపై మంత్రుల గరం.. | రేవంత్ పై అధిష్టానం గుస్సా.. | కాంగ్రెస్‌లో కలకలం.. | బుల్డోజర్లకు స్టాప్.. | 10 నెలల్లోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత.. |
|---|---|---|---|---|
| శాపనార్థాలు పెడుతున్న జనం.. | స్వచ్ఛందంగా తరలివేళ్లే వారిపై ప్రభుత్వం ఫోకస్.. | డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని బుజ్జగింపు | పిల్లలను గురుకులాల్లో చేర్పిస్తామని హామీ | |

రెడ్ మార్కింగ్ కు రెడ్డి సర్కార్ విరామం ఇచ్చింది. పెల్లుబికుతున్న నిరసనలు, సొంత పార్టీలో పెదవి విరుపులు.., అధిష్టానం ఆగ్రహం.. వెరసీ రేవంత్ ప్రభుత్వం దిగొచ్చింది. తెగేదాకా లాగితే ఇక మిగిలేది శూన్యమే అని అర్థం చేసుకుని స్టెప్ బ్యాకయ్యింది. హైడ్రా ప్రధాన లక్ష్యం పక్కదారి పట్టిందనే రాష్ట్రవ్యాప్త ఆందోళన నేపథ్యంలో అన్నీ మూసుకుని ప్రత్యామ్నాయం ఆలోచనలో పడింది. రోడ్డున పడుతున్న సామాన్యుడు., శాపనార్థాలు పెడుతున్న మహిళలు, ఇప్పటి కంటే గత ప్రభుత్వమే నయం అనే వైరాగ్యాలతో హైడ్రా బుల్డోజర్లు వెనక్కి వస్తున్నాయి. స్వయంగా పలువురు మంత్రులే రేవంత్ దూకుడును అధిష్టానం దగ్గర ఎండగట్టడమే కాకుండా, సరైన సమయంలో తప్పుడు నిర్ణయాలతో పార్టీ ఉనికికే ప్రమాదం దాపురించే తీరు వ్యవహరిస్తున్న తీరును ఏకరువు పెడుతున్నారు. బలంగా ఉంటుందనకున్న సర్కార్ బలహీనమవుతున్న దృశ్యాలు కళ్లముందు కనిపిస్తుండడంతో భవిష్యత్ ఎలాఉంటుందోగానీ, వర్తమానం మాత్రం హస్తం పార్టీకి గడ్డుకాలంగానే దాపురించింది.




**జనపదం, బ్యూరో**

హైడ్రా పేరుతో పేదలు, మధ్యతరగతి జనం ఇళ్లపై బుల్డోజర్లు పంపడంపై కాంగ్రెస్ పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ఆ జనాన్నే టార్గెట్ చేయడమేంటని మంత్రుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి తీరును కొందరు మంత్రులు, కాంగ్రెస్ నేతలు తప్పుబట్టినట్టు తెలుస్తోంది. కొందరు సీనియర్లయితే ఏకంగా అధిష్టానానికే కంప్లయింట్ చేశారని అంటున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ కూడా బుల్డోజర్ పాలనపై సీరియస్ గా ఉన్నట్టు సమాచారం. ఎన్నికల్లో వరుస ఓటములు, ఎమ్మెల్యేల జంపింగ్స్ తో బీఆర్ఎస్ వీక్ అవుతుంది అనుకుంటే, ఇప్పుడు సామాన్యులు, మధ్యతరగతి జనం మద్దతుతో మరింత స్ట్రాంగ్ గా మారుతోందన్న భయం పట్టుకుంది. బీఆర్ఎస్ తో పాటు బీజేపీ కూడా బలం పుంజుకుంటే, తమ ప్రభుత్వం ఐదేళ్లు గడపడం కష్టమని కాంగ్రెస్ నేతలు కామెంట్ చేస్తున్నారు. జనం నిరసన, ప్రతిపక్షాల ఆందోళన, సొంత పార్టీ నుంచే వ్యతిరేకత రావడంతో ప్రస్తుతానికి మూసీ రెడ్ మార్కింగ్ కి రేవంత్ రెడ్డి సర్కార్ ఫుల్ స్టాప్ పెట్టినట్టు తెలుస్తోంది. డ్యామేజ్ కంట్రోల్ పై మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ స్పందించారు. నిర్వాసితులను తప్పకుండా ఆదుకుంటామని ప్రకటనలు చేస్తున్నారు. జనం నిరసనలు... ప్రతిపక్షాల ఆందోళనలతో తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ దిగొచ్చింది. గత కొన్ని రోజులుగా మూసీ ప్రక్షాళన పేరుతో జనాన్ని వణికించిన ఆర్ బి ఎక్స్ మార్క్ ను ఇక వేయకూడదని హైడ్రా అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రస్తుతానికి మూసీ పరివాహక ప్రాంతం నుంచి స్వచ్ఛందంగా వెళ్ళే వారిపై అధికారులు ఫోకస్ పెట్టారు.

**బెడిసి కొట్టిన యవ్వారం..**

హైదరాబాద్ మధ్యలో ప్రవహిస్తున్న మూసీ నది ప్రక్షాళన చేస్తామన్న సర్కార్ ముందస్తు ప్లానింగ్ లేకుండా నది పరివాహక ప్రాంతాల్లో నివసించే వారిని అర్ధంతరంగా ఖాళీ ......(తరువాయి 4లో)

# బుర్ర తక్కువ పనులే..?

- బతుకులు ఆగం.. రేవంత్ దసరా బొనాంజా..
- మొన్నటి దాకా హైడ్రా... ఇప్పుడు మూసీ ప్రక్షాళన
- బుల్డోజర్ల రాజ్యంపై సామాన్యులు, మధ్య తరగతి కన్నెర్ర
- ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొని రోడ్డున పడేస్తారా అని ఆగ్రహం..
- పర్మిషన్లు ఇస్తేనే కట్టుకున్నం... అక్రమం ఎట్లయింది..?

4

## హైడ్రాపై నిజనిర్ధారణ కమిటీ వేయాలి



- బీఆర్ఎస్ పాలనలో ఎడాపెడా అనుమతులు
- కూల్చివేతలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కాంగ్రెస్‌లోకి మరో పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- ఆలస్యం అయినా చేరికలు పక్కా
- గౌరవప్రదంగా ఉండే హరీశ్ గాడితప్పారు
- మీడియాతో చిట్ చాట్ లో ఎమ్మెల్యే దానం నాగేందర్

2

## ఇండ్లు కూల్చుడే ఇందిరమ్మ రాజ్యమా..?



- ప్రజలకు అండగా బీజేపీ..
- ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటాం
- తెగించి కొట్లాడేందుకు సిద్ధం
- వంచించడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్.. దొందూదొందే..
- మూసీ ప్రక్షాళన పేరుతో పేదలపై హైడ్రా దాడులు
- కేంద్రమంత్రి బండి సంజయ్

3

# దిద్దుబాటు దిశగా

## దుద్దిళ్ల.. భట్టి..

నష్టం కళ్లముందు కనిపిస్తుంటే, దిద్దుబాటుకు ఆలస్యం చేయొద్దనే సోయి వచ్చింది. పార్టీపై ఉన్న నమ్మకమంతా మూసీలో మునిగిపోతుంటే ఎలాగైనా తేల్చాలని స్వయంగా మంత్రులు రంగంలోకి దిగారు. కూల్చివేతలతో పూర్తి వ్యతిరేకత మూటగట్టుకుంటున్న సర్కార్ కు ఉపశమనం కల్పించాలని కంకణం కట్టుకున్నారు. రేవంత్ తప్పిదాలను సరిచేసే బాధ్యతలను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి దుద్దిళ్ల భుజానికి ఎత్తుకున్నారు. పేదలంటే ప్రేమని, భవిష్యత్ బాగుకోసమే తాపత్రయమనే ఊరడింపుతో కోపం చల్లార్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

- జనపదం, బ్యూరో

### హైడ్రా నిరసనలకు విరుగుడు అన్వేషణ..

### పార్టీకి డ్యామేజ్ జరగకుండా జాగ్రత్తలు..

## లేక్స్, రాక్స్, పార్క్స్ @హైదరాబాద్..



భవిష్యత్ తరాల కోసమే హైడ్రా పని..
పేదలను ముందు పెట్టి బిల్డర్లు సమస్యలు సృష్టిస్తున్నారు
మూసీ బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లిస్తాం..
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

## ది బెస్ట్ సిటీగా హైదరాబాద్



పీపీపీ కింద మూసీ సుందరీకరణ
గోదావరి నీళ్లతో నింపుతాం
పరివాహక నిర్వాసితులను ఆదుకుంటాం
మంత్రి శ్రీధర్ బాబు

3



# రైట్.. రైట్...

- ఆర్టీసీలో 3 వేల ఉద్యోగాల భర్తీ..
- మిగిలిన ఖాళీలూ త్వరలోనే..
- దసరాలోగా పండుగ బకాయిల చెల్లింపు
- నష్టాలు అధిగమించి సొంత బస్సుల కొనుగోళ్లు
- ఓఆర్ఆర్ పరిధిలో ఎలక్ట్రిక్ బస్సులు నడిపే ఆలోచన
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

3

# కాన్సర్ పై అవగాహన అవసరం..




## మహిళల ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యం..

## అతివల సంతోషంతోనే కుటుంబ ఆనందం..

## బ్రెస్ట్ క్యాన్సర్ పై మారథాన్ అభినందనీయం..

## పింక్ పవర్ రన్ లో సీఎం రేవంత్ రెడ్డి

**జనపదం, బ్యూరో:** మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సుధారెడ్డి ఫౌండేషన్ నేతృత్వంలో గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన 'పింక్ పవర్ రన్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, తదితరలు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలకు సాధికారతతో పాటు ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలమని, సమాజ శ్రేయస్సుకు అదే పునాది అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తామని, సంబంధిత వ్యవస్థలను బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పక్షి అకృతిలో అతిపెద్ద మానవహారంగా ఏర్పడిన వలంటీర్లను అభినందించారు.



# రెవెన్యూను ప్రక్షాళన చేస్తాం..

- ఒక్క అంగుళం కూడా ఆక్రమణ కావొద్దు
- ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలి
- ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలి
- అధికారులు తప్పు చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2

- కాళేశ్వరం విచారణ వేగవంతం..
- మాజీ ఈఎన్సీ, కార్పొరేషన్ ఎండీ విచారణలో కీలక సమాచారం
- ఇప్పటికే కీలక దస్త్రాలు, ఆధారాలు సేకరణ
- త్వరలోనే మాజీ సీఎస్ ను విచారించనున్న కమిషన్
- దూకుడు పెంచిన పీసీ ఘోష్ కమిషన్

3



# ఉచ్చు బిగుస్తోంది...



## భయం.. భయంగా భాగిర్తిపేట..

పిచ్చికుక్క దాడిలో 30 మందికి గాయాలు
ఆందోళనలో గ్రామస్తులు..
అధికారులు స్పందించాలని వేడుకోలు..

4

## మంత్రి ఉత్తమ్‌కు పితృవియోగం

- చికిత్స పొందుతూ కిమ్స్ లో కన్నుమూత..
- శోకసంద్రంలో తాటిపాముల
- సీఎం, మంత్రులు, నేతల సానుభూతి

2





## మంత్రి ఉత్తమ్‌కు పితృవియోగం

**సీఎం, మంత్రులు, నేతల సానుభూతి**

**జనపదం, నల్లగొండ:** రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి పురుషోత్తం రెడ్డి.. అనారోగ్య సమస్యలు, వయోభారంతో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు. దీంతో మంత్రి ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. పురుషోత్తం రెడ్డి భౌతికకాయాన్ని సందర్శనార్థం ఆస్పత్రి నుంచి ఉత్తమ్ ఇంటికి తరలించిన తర్వాత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి నివాళులర్పించారు. కాగా ఆదివారం సాయంత్రం 6గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరుగుతాయని మంత్రి కుటుంబీకులు తెలిపారు.

### సీఎం దిగ్భ్రాంతి..

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పిత్రు వియోగం వార్త తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పురుషోత్తం రెడ్డి పార్ధీవదేహానికి నివాళులు అర్పించారు. ఉత్తమ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పురుషోత్తం రెడ్డి పార్ధీవదేహానికి నివాళులర్పించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ప్రగాఢ సానుభూతి తెలిపారు. పురుషోత్తం రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి ఉత్తమ్ నివాసం వద్దకు చేరుకున్నారు.

# రెవెన్యూను ప్రక్షాళన చేస్తాం..

- అంగుళం కూడా ఆక్రమణ కావొద్దు
- ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలి
- ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలి
- అధికారులు తప్పు చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**జనపదం, హైదరాబాద్ సిటీ:** సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన 33 జిల్లాల తహసీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలాగ పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనదని అంతే కాకుండా అన్ని సందర్భాల్లో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని మంత్రి అన్నారు. రాష్ట్రం మొత్తంలో సుమారు 972 మంది తహసీల్దార్లు ఉన్నారని, గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో ఉండే సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను మీ ద్వారా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని



ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి అన్నారు.

### సలహాలు, సూచనలు స్వీకరిస్తాం..

రెవెన్యూ చట్టాల సవరణలో క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలకు మీరు ఇచ్చేసలహాలు, సూచనలను కూడా అవసరమైన మేరకు పరిగణలోనకి తీసుకుంటామని మంత్రి వివరించారు. ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే తపనతోనే నిరంతరం ఆలోచిస్తుందని, ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉండేలా మీరు ప్రజలకు సేవలందరిచాలని మంత్రి తెలిపారు. ధరణిలోని సమస్యలతో ప్రజలు, రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని, అందుకే ముఖ్యమంత్రి ఆర్ఓఆర్ చట్టాల రూపకల్పనను చేసారని మంత్రి అన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు ఎక్కువ శాతం రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని రైతుల సమస్యలు మీకందరికీ తెలుసన్నారు. రెవెన్యూ శాఖలలో ఎంత నిజాయితీగా పనిచేసిన కూడా నిందలు తప్పవని అంతరాత్మను సాక్షిగా పెట్టుకొని పనులు చేయాలన్నారు. కార్యాలయాలలో సిబ్బంది కొరత, మౌళిక వసతులు, ఫర్నీచర్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోయిన మీరు అనేక సమస్యలను ఎదుర్కొంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల వరకు చేరవేయడంలో, ప్రభుత్వ భూములను రక్షించడంలో మీరు ముఖ్య భూమిక వహిస్తున్నారని అభినందించారు. అందుకనుగుణంగా మీ సమస్యలను తీర్చేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మీరు తప్పు చేస్తే మీకు చెడ్డపేరు వస్తుందో లేదో గాని ప్రభుత్వానికి మాత్రం చెడ్డపేరు వస్తుందని మంత్రి అన్నారు.

### సమస్యలు పరిష్కరిస్తాం..

కలెక్టర్ నుంచి అనుమతి తీసుకున్న తర్వాతే తహసీల్దార్ల మీద కేసులు నమోదు చేసేలా డీజీపీతో చర్చించి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని మంత్రి ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కోసం హైదరాబాద్ లో ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం హడావుడిగా మండలాల సంఖ్యను పెంచిందే కానీ, దానికి తగినట్టుగా కార్యాలయాలను ఏర్పాటు చేయలేదని, చేసిన వాటిలో మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. కార్యాలయాలలో మౌలిక వసతులను కల్పించడంతో పాటు రెగ్యులర్ స్టాఫ్, పదోన్నతులు, కోర్టు ఖర్చులు, అద్దె భవనాలు, అద్దె వాహన బకాయిలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి అత్యంత కీలకమైనదని ఈ శాఖ బాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. దాదాపు ఐదు సంవత్సరాలనుంచి పెండింగ్ లో ఉన్న 300 మంది ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్మెంట్ ఫైళ్లను మంత్రి క్లియర్ చేశారని వెల్లడించారు. ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజ్గిరి కలెక్టర్ గౌతమ్, ట్రెసా అధ్యక్షుడు వంగా రవీం దర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తహసీల్దార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## గురువన్నపేటలో దారుణం

**ఏడో తరగతి చదువుతున్న బాలికపై అత్యాచారం**

**నిందితుడిని ఇంటిని కాల్చిన గ్రామస్తులు**

### నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసుల

**జనపదం, బ్యూరో:** కొమురవెల్లి మండలం గురవన్నపేటలో రెండు రోజుల క్రితం ఏడో తరగతి చదువుతున్న 9 ఏళ్ల మైనర్ బాలికపై 22ఏళ్ళ యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలిక పక్క ఇంట్లో ఉన్న యువకుడు బాలిక ఇంట్లో ఒంటరిగా పనిచేస్తుండగా ఇంట్లోకి చొరబడి అత్యాచారం చేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. గ్రామస్తులు అత్యాచారం చేసిన యువకుడి ఇంటిపై పెట్రోల్ పోసి తగలబెట్టారు. యువకుడికి చెందిన వాహనాలపై దాడి చేసి వాహనాల అద్దాలు ధ్వంసం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో గ్రామస్తులను చెదరగొట్టారు. సిద్దిపేట జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో చేర్యాల శ్రీనివాస్ కొమురవెల్లి ఎస్సై ఎల్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో గురునపేట గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల నమోదుకు శ్రీకారం

**జనపదం, నల్లగొండ:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల నమోదుకు ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం వచ్చే ఏడాది మార్చి 29 నాటికి పూర్తి కానుండటంతో తదుపరి ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితాను రూపకల్పనకు ఎన్నికల సంఘం ఇటీవల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రక్రియలో భాగంగా ఈ నెల 30వ తేదీ సోమవారం నుంచి నవంబరు 6వ తేదీ వరకు ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టనున్నారు. నవంబరు 23న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించి, జాబితాపై అభ్యంతరాలు డిసెంబరు 9 వరకు స్వీకరిస్తారు. అదే నెల 25వ తేదీ వరకు అభ్యంతరాలు పరిశీలించి డిసెంబరు 30వ తేదీన తుది జాబితాను ప్రకటిస్తారు.

# సెకండ్ ఫేజ్ మెట్రో అలైన్‌మెంట్ మార్పు



**జనపదం, బ్యూరో:** హైదరాబాద్ మెట్రో రెండవ దశ పనులకు సంబంధించి కీలక అడుగు ముందుకు పడింది. గతంలో నిర్ణయించిన ఎయిర్ పోర్ట్ మెట్రో అలైన్ మెంట్ మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన పనులు అతి త్వరలోనే పట్టాలెక్కనున్నాయి. ఈ మేరకు అధికారులు తుది మెరుగులు దిద్దే ప్రయత్నాలలో నిమగ్నమయ్యారు. సెకండ్ ఫేజ్‌లో మొత్తం 116.2 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించనుంది. ఇందుకుగానీ రూ.32 వేల 237 కోట్లను వెచ్చించనుంది. రెండోదశ విస్తరణ పనులకు సంబంధించిన అంశాలపై రెండు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. దీంతో పనుల ప్రారంభ ప్రక్రియను అధికారులు మరింత వేగవంతం చేశారు.

### భూగర్భంలో రైలు..

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మెట్రో సెకండ్ ఫేజ్ పనులను చేపడుతున్న విషయం తెలిసిందే. కాగా ఎయిర్‌పోర్టు మెట్రో అలైన్‌మెంట్‌లో మార్పులతోపాటు ఆరాంఘర్-బెంగళూరు హైవే కొత్త హైకోర్టు మీదుగా విమానాశ్రయానికి మెట్రో లైనును ఖరారు చేసింది. వివిధ ప్రత్యామ్నాయాల గురించి లోతైన చర్చల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మొత్తం ఆరు కారికాడర్లతో మెట్రో సెకండ్ ఫేజ్ పరుగులు పెట్టనుంది. కాగా తొలిసారిగా ఎయిర్ పోర్ట్ కారిడార్‌లో 1.6 కిలోమీటర్ల మేర మెట్రో రైలు భూగర్భంలో వెళ్లనుంది.

### రెండో దశ కారిడార్లు ఇవే..

కారిడార్ నాలుగు (ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్) నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు దాదాపు 36.6 కి.మీ పొడవును కవర్ చేస్తుంది. ఎల్బీ నగర్, కర్మన్‌ఘాట్, ఒవైసీ హాస్పిటల్, డీఆర్డీఓ, చంద్రాయణ్ గుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరంఘర్, న్యూ హైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా ఎన్ హెచ్ మీదుగా ఈ మార్గం ఉంటుంది. ఈ మార్గంలో భూగర్భ స్టేషన్ ఎయిర్ పోర్ట్ స్టేషన్‌తో సహా మొత్తం 24 మెట్రో స్టేషన్లు ఉంటాయి.

**కారిడార్ 5..** కింద రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి కోకాపేట్ నియో పోలిస్ వరకు బయో డైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ రోడ్, నానక్ రామ్ గూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్ నియోపోలిస్ మీదుగా బ్లూ లైన్ పొడిగింపుగా నిర్మిస్తారు. ఇది మొత్తం ఎలివేటెడ్ కారిడార్ కాగా.. ఇందులో దాదాపు 8 స్టేషన్లు ఉంటాయి.

**కారిడార్ ..6** కింద (ఓల్డ్ సిటీ మెట్రో) ఎంజీబీఎస్ నుంచి చంద్రా యణ గుట్ట వరకు గ్రీన్ లైన్ పొడిగింపుగా నిర్మిస్తారు. ఎంజీబీఎస్ నుంచి ఈ 7.5 కి.మీ లైన్, ఓల్డ్ సిటీలోని మండి రోడ్ మీదుగా దారుల్ షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా మీదుగా ప్రయాణిస్తుంది. కారిడార్ సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, ఈ పేర్లనే వాటి చారిత్రక ప్రాముఖ్యత కారణంగా స్టేషన్ పేర్లుగా ఉంచుతారు. ప్రస్తుతం దారుల్‌షిఫా జంక్షన్ నుంచి శాలిబండ జంక్షన్ మధ్య 60 అడుగుల రోడ్డు; శాలిబండ జంక్షన్ నుంచి చంద్రాయణ్ గుట్ట వరకు 80 అడుగుల రోడ్డు ఏకరీతిగా 100 అడుగులకు విస్తరిస్తారు. స్టేషన్ ఉండే ప్రాంతాల్లో మాత్రం రోడ్డును 120 అడుగులకు విస్తరిస్తారు.

**కారిడార్ ...7** కింద ముంబై హైవేపై రెడ్ లైన్ పొడిగింపుగా నిర్మించబడుతోంది. ప్రస్తుతం ఉన్న మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి ప్రారంభించి, పటాన్‌చెరు వరకు ఉన్న ఈ 13.4 కి.మీ లైన్ ఆల్విన్ క్రాస్ రోడ్, మదీనాగూడ, చందానగర్, బిహెచ్ఈఎల్, ఇక్రిసాట్ మీదుగా వెళ్తుంది. దాదాపు 10 స్టేషన్లతో ఉండే పూర్తి ఎలివేటెడ్ కారిడార్.

**కారిడార్...8లో** విజయవాడ హైవేపై ఎల్బీ నగర్ వైపు నుంచి రెడ్ లైన్ పొడిగింపుగా నిర్మిస్తారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు ఈ 7.1 కిమీ కారిడార్ చింతలకుంట, వనస్థలిపురం, ఆటోనగర్, ఆర్టీసీ కాలనీ మీదుగా వెళ్తుంది. ఈ పూర్తి ఎలివేటెడ్ కారిడార్‌లో దాదాపు 6 స్టేషన్లు ఉంటాయి.

### ఫ్యూచర్ సిటీకి..

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. అధికారులు కారిడార్-9కి కూడా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. మొత్తంగా శంషాబాద్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు సుమారు 8 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కొత్త మార్గాన్ని నిర్మించేందుకు అధికారులు డీపీఆర్ సిద్ధం చేశారు. కేంద్ర అనుమతుల కోసం మెట్రో రెండో దశ డీపీఆర్‌లు పంపించారు. ఇప్పటికే మొదటి దశలో 3 కారిడార్లలో 69 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ పనులు జరుగుతున్నాయి. కాగా.. ఈ రెండో దశ కూడా పూర్తయితే మొత్తంగా 9 కారిడార్లలో 185 కిలోమీటర్ల మెట్రో మార్గం పూర్తయినట్టవుతుంది.

# కాంగ్రెస్‌లోకి మరో పది మంది..

- బీఆర్ఎస్ నుంచి వలసలు ఆపలేరు..
- హైడ్రా తొందరపడింది..
- పేదల ఇండ్లు కూల్చాల్సిన అవసరం లేదు..
- హరీశ్ రావు గాడి తప్పారు..
- చిట్ చాట్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్

**జనపదం, హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో చేసిన చిట్ చాట్ లో ఆయన పార్టీ ఫిరాయింపులపై కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ లో చేరికలను బీఆర్ఎస్ పెద్దలు ఎక్కువ కాలం ఆపలేరన్నారు. కాస్త ఆలస్యం అయినా మిగతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ కాంగ్రెస్ లో చేరడం ఖాయమని చెప్పారు. ఎమ్మెల్యేలపై ఉన్న కేసుల బూచి చూపెట్టి బీఆర్ఎస్ పెద్దలు వారిని కాంగ్రెస్‌లోకి రాకుండా అడ్డుకుంటున్నారని వ్యాఖ్యనించారు. రాష్ట్రానికి సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్,



బీజేపీ నేతలు అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని దానం మండిపడ్డారు. చివరకు గౌరవప్రదంగా ఉండే మాజీ మంత్రి హరీష్ రావు కూడా గాడి తప్పారని చురకలంటించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను బీఆర్ఎస్ నేతలను రెచ్చగొడుతున్నారన్న ఆయన ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు.

### హైడ్రా తొందరపడింది..

చెరువులు, కుంటలు, నాలాల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు చర్యలకు దిగిందని దానం నాగేందర్ అభిప్రాయపడ్డారు. హైడ్రా పనితీరు, లక్ష్యం, నగర ప్రజలకు భవిష్యత్ లో కలిగే ప్రయోజనాల గురించి ముందు ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. నిర్మాణాలు కూలగొట్టే ముందు అక్కడి వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియజేస్తే ఇంత ఇబ్బంది అయ్యేది కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి చిన్న చిన్న ఘటనలే ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఒక చిన్నారి తన పుస్తకాలు ఇంట్లో ఉన్నాయని బోరున ఏడ్చిన ఘటన తనకు చాలా బాధ కలిగించిందన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి పనులు చేసినప్పుడు ఎవరూ మాట్లాడలేదని చెప్పారు.


### నిజనిర్ధారణ కమిటీ వేయాలి

వివాదాస్పదంగా మారిన హైడ్రా కూల్చివేతలపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతానని దానం చెప్పారు. అక్రమ కట్టడాలకు బీఆర్ఎస్ హయాంలో విచ్చలవిడిగా పర్మిషన్ ఇచ్చారని ఆరోపించారు. మరోవైపు మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం సరికాదని దానం నాగేందర్ అభిప్రాయపడ్డారు. మురికివాడల జోలికి వెళ్లొద్దని హైడ్రాకు ముందే చెప్పానన్నారు. జలవిహార్, ఐమాక్స్ వంటి నిర్మాణాలు కళ్లెదుట ఉన్నా హైడ్రా వాటివైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. మూసీ నిర్వాసితులకు కౌన్సిలింగ్ ఇచ్చి.. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల తర్వాత ఖాళీ చేయించాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇళ్లకు రెడ్‌మార్క్ చేయడం కచ్చితంగా తొందరపాటు చర్యే అన్న దానం కూల్చిన ఇళ్లకు అక్కడే నివాసాలు కల్పిస్తే మంచిదన్నారు.

# ప్రజలు వ్యతిరేకిస్తున్న మారరా..?

- బీఆర్ఎస్ మోసం చేసినట్లే.. కాంగ్రెస్ చేస్తోంది..
- కూల్చివేతలపై బీజేపీ పోరాటం చేస్తుంది..
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**జనపదం, సిటీ బ్యూరో:** ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా హైడ్రా, ప్రభుత్వ తీరు మారడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో నరేంద్ర మోడీ ఫొటో ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న బండి సంజయ్, మోడీ దేశానికి చేసిన సేవ, ఆదర్శ జీవితాన్ని తెలిపేలా ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి రోజు స్వేచ్ఛ సేవా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణలో ప్రజలు హైడ్రా కూల్చివేతల వల్ల



ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మరోవైపు గ్రామాల్లోని సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడం లేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎలా మోసం చేసిందో, కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. హైడ్రా వల్ల ఏదో జరుగుతుందని భావించామని, ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లు కూల్చడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా కూల్చివేతలకు తాము వ్యతిరేకం కాదని, చేపట్టే విధానాన్నే తప్పు పడుతున్నామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం పక్కన పెట్టి, హైడ్రా పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ పేదల ఇండ్లను ప్రభుత్వం కూలుస్తుందన్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిందని, హైడ్రా వల్ల తెలంగాణ అధోగతి పాలైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేదల ఇండ్లు కూల్చడాన్ని బీజేపీ ఖండిస్తుందని, ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. బీజేపీ నాయకులను దాటిన తర్వాతే హైడ్రా కూల్చివేతల జోలికి వెళ్లాలని హెచ్చరించారు. హైడ్రా విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. మోడీ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు చేస్తామని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తెలిపారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు ఖాదీ వస్త్రాలను వేసుకునే కార్యక్రమాలను చేపడతామని ఆయన చెప్పారు. దేశాన్ని నరేంద్ర మోడీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.

# కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు అస్వస్థత..

**బహిరంగ సభలో మాట్లాడుతూ పడిపోయిన ఖర్గే**



**జనపదం, ఢిల్లీ:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. జమ్ముకశ్మీర్‌లోని కరువా జిల్లాలో ఆదివారం ఆ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఆయన అదుపు తప్పి పడపోబోయారు. దీంతో అక్కడున్న నేతలు ఖర్గేను పట్టుకున్నారు. వెంటనే నీరు తాగించారు. అయినప్పటికీ ఆయన ప్రసంగాన్ని మాత్రం ఆపలేదు. పార్టీ నేతలు ఆయనను పట్టుకుని నిలబడి ఉండగా ప్రసంగాన్ని కొనసాగించారు. అయితే మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వెంటనే పార్టీ అగ్రనాయకత్వం జమ్ముకశ్మీర్ నేతలను అప్రమత్తంగా ఉండమని సూచించింది. అనంతరం కరువా ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం పార్టీ నాయకులు ఖర్గేని తీసుకెళ్లారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు- బీపీ సమస్య ఉన్నట్లు గుర్తించారు. అదే సమయంలో మల్లికార్జున ఖర్గే ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన కుమారుడు ప్రియాంక్ ఖర్గే సోషల్ మీడియాలో వెల్లడించారు. వైద్య పరీక్షల అనంతరం ఆస్పత్రి నుంచి మల్లికార్జున ఖర్గే ఆదివారం సాయంత్రం డిశ్చార్జ్ అయ్యారు.

# నైతిక విలువలతోనే స్వేచ్ఛ..

### ఎంపీ కడియం శ్రీహరి

**జనపదం, బ్యూరో:** నైతిక విలువలను పాటించడం ద్వారా మాత్రమే ఒక వ్యక్తికి నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన జమాతే ఇస్లామీ హింద్ (జేఐహెచ్) మహిళా విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలను లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న లైంగిక హింస, హత్యల గురించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి "నైతికత స్వేచ్ఛ" పేరుతో 10వేల మంది మహిళలతో నిర్వహించిన సమావేశానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజ



రయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కులం, వర్ణం, లింగం, మతం లేదా ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ వారి ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడానికి స్వేచ్ఛను కలిగి ఉండడం వారి ప్రాథమిక హక్కు అని తెలిపారు. అది కేవలం నైతిక విలువలను పాటించడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. సమాజంలోని అసమానతలు తొలగాలంటే మార్పు అనేది మన నుంచే మొదలవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల నుండి మన పిల్లలను మనమే కాపుడుకోవాలని వారి శక్తి సామర్థ్యలను పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిద్దాల్సిన బాధ్యత మనదేనని వెల్లడించారు. సోషల్ మీడియా, డ్రగ్స్ వంటి వ్యాసనాలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. కేవలం మహిళలే ఇంత పెద్ద సమావేశాన్ని నిర్వహించడం అభినదనీయమని అన్నారు. సున్నితమైన అంశాలపై మరింత లోతుగా చర్చించి ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి సభలు, సమావేశాలు మరిన్ని నిర్వహించడం ద్వారానే అది సాధ్యం అవుతుందని వెల్లడించారు

# ట్రాన్స్ జెండర్ల కోసం మైత్రి క్లినిక్

**రేవంత్ సర్కార్ మరో నిర్ణయం**

**హర్షం వ్యక్తం చేస్తున్న ట్రాన్స్ జెండర్లు**

**జనపదం, బ్యూరో:** తెలంగాణలోని ట్రాన్స్ జెండర్లకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. సమాజంలో ట్రాన్స్ జెండర్లు కూడా అందరిగా గౌరవప్రదంగా జీవించేందుకు వీలుగా పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లను తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా.. ఇప్పుడు.. వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందించేందుకు మైత్రి క్లినిక్ పేరుతో.. ప్రత్యేక కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సాధారణంగానే ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో మహిళలు, పురుషుల కోసం వైద్య సేవలు అందిస్తుంటారు. అయితే.. ట్రాన్స్ జెండర్లు మాత్రం తమకు వచ్చే అనారోగ్య సమస్యలకు వైద్యం చేయించుకునేందుకు గానీ.. వారికి వైద్యం చేసేందుకు వైద్యులు గానీ.. సంశయిస్తుంటారు. అలాంటి ఇబ్బంది ఉండకూడదని భావించిన ప్రభుత్వం.. ట్రాన్స్ జెండర్ల కోసం మైత్రి క్లినిక్ పేరుతో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉన్న అన్ని ఆస్పత్రుల్లో ఈ మైత్రి క్లినిక్‌లను



ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### సూర్యాపేట, యాదాద్రిలో క్లినిక్

సూర్యాపేట, యాదాద్రి జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో.. మైత్రి క్లినిక్ ఏర్పాటు చేశారు. ఇందులో ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేక వార్డు, ఓపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సేవలను త్వరలోనే అధికారికంగా ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తున్న ఈ మైత్రి క్లినిక్‌లలో వారంలో 2 రోజులు ఓపీ సేవలందించనున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓపీ సేవలు అందిస్తారు. ఒకవేళ క్లినిక్‌కు వచ్చే పేషంట్ల సంఖ్య పెరిగితే.. దాన్ని బట్టి ఓపీ సేవలు అందించే రోజుల సంఖ్య పెంచాలని భావిస్తున్నారు. ఈ మైత్రి క్లినిక్‌లో సేవలందించేందుకు గానూ.. ప్రత్యేకంగా వైద్యులను నియమిస్తున్నారు. మొత్తం ఐదుగురు డాక్టర్లను నియమించటమే కాకుండా వారికి ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇందులో గైనకాలజిస్ట్, స్కిన్ స్పెషలిస్ట్, మానసిక వైద్యుడు, జనరల్ ఫిజిషియన్‌తో పాటు ఓ నర్సు కూడా ఉంటారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డులోనే.. ఓపీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. వైద్యులు రాసిచ్చే మందులను తీసుకునేందుకు కూడా ప్రత్యేకంగా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ట్రాన్స్ జెండర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రాజాసింగ్ హత్యకు కుట్ర

- పోలీసుల అదుపులో ఇద్దరు

**జనపదం, హైదరాబాద్ :** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇంటి దగ్గర రెక్కీ నిర్వహిస్తున్న ఇద్దరిని స్థానికులు పట్టుకుని మంగళ్ హాట్ పోలీసులకు అప్పగించారు. వారి ఫోన్లలో గన్నులు, బుల్లెట్లు, రాజాసింగ్ ఫొటోలు ఉండడంతో హత్యకు కుట్ర జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హత్యకు కుట్ర జరిగిందన్న వార్తలు రావడంతో హైదరాబాద్ లో కలకలం రేగింది. హత్యకు రెక్కీ నిర్వహించిన ఇద్దరిని ఇస్మాయిల్, మహ్మద్ ఖాజాగా గుర్తించిన పోలీసులు పూర్తి వివరాలను తెలుసుకోవడానికి విచారణ చేస్తున్నారు. కాగా, ఈ విషయమై ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా ఫోటోలు తీసి ముంబైకి పంపిస్తున్నారని అన్నారు. శనివారం రాత్రి నలుగురు అనుమానితులు వచ్చారని.. అందులో ఇద్దరు పారిపోగా మరో ఇద్దరిని స్థానికులు పట్టుకున్నారని చెప్పారు.



# మూసీ ప్రక్షాళనలో పెద్ద స్కెచ్

- లక్షల కోట్ల కమీషన్ల కోసమే ప్రక్షాళన
- హైడ్రా పేరిట సీక్రెట్ ఎజెండా అమలు.?
- బాధితులకు న్యాయం చేయాలి
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

**జనపదం, మల్కాజిగిరి :** తెలంగాణలో మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి పథకాలు పూర్తి అయ్యాయని, దీంతో లక్షల కోట్ల కమీషన్ల కోసం మూసి ప్రక్షాళనను రేవంత్ సర్కారు తెరమీదకు తెచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. రూ. లక్షా 50 వేల కోట్లతో మూసి ప్రక్షాళన చేస్తామని, పెద్ద స్కెచ్ వేసుకొని రంగంలోకి దిగారన్నారు. ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గం పరిధి పలు ప్రాం తాల్లో ఈటల పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకేదో మంచి చేస్తారని ప్రజలు రేవంత్ రెడ్డి ని గెలిపిస్తే ఆయన వారిని ఏడిపిస్తున్నారని, ప్రజల కన్నీళ్లు చూసి నవ్వుతున్న రేవంత్ రెడ్డి ఒక సైకో, శాడిస్ట్ అన్నారు. దీనిమీద చర్చకు కూడా సిద్ధమేనని ఈటల సవాల్ చేశారు. చెరువులు కాపాడాలంటే దాని చుట్టూ ఉన్న పట్టా భూముల వివరాలను సేకరించాలని సూచించారు. కాగా, హైడ్రా ప్రకటించగానే అయ్యప్ప సొసైటీలో కేసీఆర్ ఇల్లు కూలగొట్టిన సందర్భం గుర్తుకు వచ్చిందని, అప్పట్లో ఆందోళన పడ్డామని, ప్రజలు గెలిపించింది కన్స్ట్రక్షన్ కోసం కానీ డిస్ట్రక్షన్ కోసం కాదు కదా అని తేలిపోయిందన్నారు. వాటన్నిటి ఫలితమే కేసీఆర్ ఓటమి అని అన్నారు. హైడ్రా పేరిట ఒకటో రెండో పెద్ద వాళ్ల ఇల్లు శాంపిల్ గా కూలగొట్టి, భయభ్రాంతులకు గురిచేసి వారి సీక్రెట్ ఎజెండా అమలు చేసుకుంటున్నారని ఆరోపించారు. హైదరాబాదులో చెరువులు మురికి నిలయాలుగా ఉన్నాయని, చెరువుల పక్కకు ఉండటం ఒక శాపమేనని, కానీ దిక్కు లేక ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ కోసం 13 వేల ఎకరాల భూములు సేకరించారని, రింగ్ రోడ్డు కోసం, ప్రాజెక్టుల కోసం భూమిని సేకరిస్తున్నారని ఈటల రాజేందర్ చెప్పారు. అలాగే చెరువులను కాపాడటానికి కూడా పట్టా భూములను సేకరించాలన్నారు. బాధితులకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఇళ్ళను కొలగొడతా అంటే న్యాయం అవుతుందా అని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.



# వరల్డ్ బెస్ట్ సిటీగా హైదరాబాద్

- పీపీపీ కింద మూసీ సుందరీకరణ
- నదిని గోదావరి నీళ్లతో నింపుతాం
- నిర్వాసితులకు న్యాయం చేస్తాం..
- మంత్రి శ్రీధర్ బాబు

**జనపదం, సెక్రటేరియట్ :** హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ బెస్ట్ సిటీగా మారుస్తామని, మూసీ నదిని పీపీపీ కింద ప్రక్షాళన చేస్తామని, తద్వారా ఆ నదిలో గోదావరి నీళ్లు తీసుకువస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఆదివారం సెక్రటేరియట్‌లో మంత్రి మీడియాతో మాట్లాడారు. మూసీపై లింక్ రోడ్లు నిర్మిస్తామని, నిర్వాసితులకు న్యాయం చేస్తామన్న ఆయన ఆ ప్రాంత పేదల సొంతింటి కల నెరవేరుస్తామని, వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 35 బృందాలతో సోషియో ఎకనమిక్ సర్వే నిర్వహిస్తున్నామని, నిర్వాసితులందరికీ వాక్ టు వర్క్ పద్ధతిలో ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ విషయంలో ఇప్పటికే 12 ఎన్జీవో ప్రతినిధులతో సంప్రదింపులు చేస్తున్నట్లు వివరించారు. హైడ్రా విషయంలో పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని, బిల్డర్ల చేతిలో మోసపోయిన పేదలు, మధ్యతరగతి వారి నివాసాల విషయంలో ప్రభుత్వం తొందరపడదని వ్యాఖ్యానించారు. మూసీ,హైడ్రా విషయంలో నెలకొన్న సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్లలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యంగా చెరువులు, కాలువలు, నాలాల స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డగోలు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. కాగా అపార్ట్మెంట్ నిర్వాసితులకు న్యాయం చేసే విషయంలో సీఎం త్వరలోనే నిర్ణయం తీసుకుంటారన్నారు. బిల్డర్ల చేతిలో మోసపోయిన వారి విషయంలో మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తామన్నారు. మూసీ ప్రక్షాళనపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా ఏం చేసిందని ప్రశ్నించిన ఆయన బీఆర్ఎస్ నేతలు మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.మల్లన్న సాగర్ నిర్వాసితులకు బీఆర్ఎస్ ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు. గతంలో తాము మల్లన్నసాగర్ దగ్గరకు వెళ్తే అడ్డుకుని పోలీసులతో అరెస్టు చేశారని గుర్తుచేశారు.

# బిగిస్తున్న ఉచ్చు..!

- కొలిక్కి వస్తున్న కాళేశ్వరం అవినీతిపై విచారణ
- స్పీడ్ పెంచిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- మాజీ ఈఎన్సీ, కాళేశ్వరం కార్పొరేషన్ ఎండీ విచారణలో కీలక సమాచారం
- త్వరలోనే మాజీ సీఎస్‌జోషిని విచారించనున్న కమిషన్
- కమిషన్ నివేదికపై సర్వత్రా ఆసక్తి



**జనపదం, బ్యూరో :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై రాష్ట్ర సర్కార్ చేపట్టిన విచారణ కొలిక్కి వస్తున్నది. ఆ ప్రాజెక్టు పేరిట ప్రజాధనాన్ని దోచుకున్న అవినీతి అధికారులు, ప్రజాప్రతినిధుల మెడకు ఉచ్చుబిగిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు నిర్మాణాల్లో జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కీలక అంశాలతో ఓ నివేదికను సిద్ధం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ ఏడాది మార్చిలో కాళేశ్వరంపై విచారణ ప్రారంభించిన కమిషన్ ఇప్పటికే మాజీ ఈఎన్సీ సహా ఏడుగురు సీఈ స్థాయి ఇంజినీర్లను ఆరా తీసింది. విచారణలో పనులు పూర్తవ్వకుండానే బిల్లులు ఎలా చెల్లించారంటూ అధికారులను ప్రశ్నించిన కమిషన్ అప్పట్లో వారిపై వచ్చిన రాజకీయ, అధికారిక ఒత్తిళ్ల గురించి అడిగితెలుసుకున్నది. వారు ఇచ్చిన సమాచారం, రికార్డులు, వాస్తవ పరిస్థితులు వేర్వేరుగా ఉండడంతో పలు కీలక లోపాలను గుర్తించింది. అదే సమయంలో కాళేశ్వరం నిర్మాణ సమయంలో పని చేసిన ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఈఎన్సీలు, మాజీ ఈఎన్సీలు, ప్రభుత్వ కార్యదర్శులు, మాజీ కార్యదర్శులతో సమావేశమైన కమిషన్ సభ్యులు వారి నుంచి అఫిడవిట్ల రూపంలో ఆధారాలు తీసుకోవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇలా దాదాపు 80 అఫిడవిట్లు దాఖలు కాగా.. వాటిలోని సమాచారాన్ని క్రోడీకరించిన కమిషన్ పలు కీలక అంశాలతో జాబితా రూపొందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**తుది దశకు విచారణ..!**

ఇప్పటి వరకు క్షేత్రస్థాయి పర్యటనలు, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన దస్త్రాలు, అంతర్గత విచారణలు పూర్తి చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తుది విడత బహిరంగ విచారణకు శ్రీకారం చుట్టింది.ఈ క్రమంలో గత నెల నుంచి బహిరంగంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్న కమిషన్..అఫిడవిట్లలోని వివరాలకు భిన్నంగా, వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా కొందరు జవాబులు చెబుతున్నారని గుర్తించింది. అదే సమయంలో విచారణకు సహకరించని, వాస్తవ రికార్డులు సమర్పించని అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడింది. తాజాగా ఈ నెల 24 నుంచి గత ప్రభుత్వ హయాంలో పని చేసిన మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు, అకౌంట్స్‌ఆఫీసర్లు,ఉన్నతాధికారులతో పాటు గజ్వేల్ ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్, కాళేశ్వరం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బీ హరిరామ్‌ను విచారించింది. ఇందులో కమిషన్ అడిగిన ప్రశ్నలకు మాజీ ఈఎన్సీ, కాళేశ్వరం కార్పొరేషన్ ఎండీ స్పందించిన తీరు, ఇచ్చిన వివరణ, సమాధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ముందుగా కార్పొరేషన్ ఎండీ ఇచ్చిన సమాచారంతో మాజీ ఈఎన్సీని ప్రశ్నించిన కమిషన్‌చివరగా గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన ఎస్‌కే జోషిని ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నది.

**విచారణ సాగిందిలా..!**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు సంబంధించి నాణ్యత, నిర్మాణ విభాగాలకు చెందిన డీఈఈ స్థాయి నుంచి ఏఈ స్థాయి వరకు సుమారు 40 మంది అధికారులను జస్టిస్‌ఘోష్ కమిషన్ విచారించింది. తాజాగా ఈ నెల 24న మొదలైన తుది విడత విచారణకు హాజరైన విష్ణుప్రసాద్, అజ్మల్‌ఖాన్, కరుణాకర్, సత్యనారాయణ గౌడ్, ఓంకార్ సింగ్ ఇంజనీర్లతో పాటు విశ్రాంత ఇంజనీర్ సత్తిరెడ్డి కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అయితే గత అనుభవాలను పరిగణలోకీ తీసుకున్న కమిషన్ విచారణ ఎదుర్కొంటున్న ఇంజనీర్లకు ముందే తీవ్ర హెచ్చరికలు జారీ చేసి కావాల్సిన సమాచారం రాబట్టేందుకు ప్రయత్నించింది. ముఖ్యంగా బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్లేస్‌మెంట్ రిజిస్టర్, ఎంబుక్‌లలో కొన్నింటిని పరిశీలించింది. అయితే విచారణకు ముందు విచారణలో కమిషన్‌ను తప్పుదోవ పట్టించినా, నేరపూరితంగా వ్యవహరించినా వారిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదుతో పాటు భవిష్యత్‌లో పదోన్నతులు ఇవ్వవద్దని ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని హెచ్చరించినా ఈఎన్సీ, అకౌంట్స్ అఫీసర్లు, కార్పొరేషన్‌ఎండీ సహకరించలేదనే అభిప్రాయంతో కమిషన్‌ఉంది. మరోవైపు.. కాళేశ్వరం అవినీతిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ పూర్తిచేసిన విచారణకు సంబంధించిన తుది నివేదికతో పాటు కాళేశ్వరంపై కాగ్ నివేదిక అంశాలను జస్టిస్ ఘోష్ కమిషన్ పరిగణలోకి తీసుకుని.. తుది నివేదికకు మెరుగులు దిద్దనున్నది. ఇలా అన్ని రకాలుగా వేర్వేరు విచారణల్లో గుర్తించిన అంశాల ఆధారంగా పలువురిపై ప్రభుత్వానికి సిఫార్సులు చేయాలని కమిషన్ భావిస్తున్నట్లు తెలిసింది. అవినీతి నిరోధక చట్టం కింద కూడా కేసులు నమోదు చేయాలని సిఫార్సు చేసే యోచనలో ఉన్న కమిషన్ ఇంజినీర్లు,అధికారులకు భవిష్యత్తులో పదోన్నతులు ఇవ్వొద్దని కూడా ప్రభుత్వానికి సూచించే అవకాశాలు మెండుగా ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారం హాట్ టాపిక్ గా మారింది. ఇదీలావుంటే.. కాళేశ్వరం అవినీతిపై అనేక కోణాల్లో విచారణ చేపట్టిన జస్టిన్ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి ఎప్పటి వరకు సమగ్ర నివేదిక సమర్పిస్తుంది..? ఇప్పటి వరకు జరిగిన విచారణలో ఎలాంటి అంశాలను గుర్తించింది..? డిజైన్ల లోపం.. బిల్లుల చెల్లింపుల అక్రమాలపై ఎలాంటి రిపోర్ట్ ఇవ్వనుందనేది ఉత్కంఠ రేపుతున్నది.

# రోడ్డెక్కిన ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు

- కరీంనగర్ లో అట్టహాసంగా ప్రారంభం
- తెలంగాణలో తొలిసారి అందుబాటులోకి..
- ఆర్టీసీలో త్వరలో 3 వేల ఉద్యోగాలను భర్తీ
- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం
- హాజరైన ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్



**జనపదం, కరీంనగర్ :** టీజీఎస్‌ఆర్టీసీ ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు రోడ్డెక్కాయి. కరీంనగర్‌కు కేటాయించిన 74 బస్సుల్లో తొలి విడతలో 35 విద్యుత్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో కలిసి ఆదివారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జన్నార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి మంత్రి కొత్త బస్సులో ప్రయాణించారు. బస్సులోనే కరీంనగర్–2 డిపోకు చేరుకొని అక్కడ ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ ను పరిశీలించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్ కు కేటాయించినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు చెబుతున్నాన్నారు. ప్రస్తుతం 35 బస్సులు అందుబాటులోకి వచ్చాయని, త్వరలోనే మరో 39 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందని తెలిపారు. కరీంనగర్ తో పాటు నిజామాబాద్ కు 67, వరంగల్ 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్ కు 74 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్‌ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా ప్రభుత్వ గ్రాంట్స్ ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. అలాగే కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రకియ కొనసాగుతోందని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. 2013 బాండ్లకు సంబంధించిన డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, మిగిలిన బకాయిలను దసరాలోగా మిగతా ఉద్యోగుల ఖాతాలో జమచేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు.

టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువస్తోన్న ఎలక్ట్రిక్ బస్సులు.. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. రాబోయే కాలంలో హైదరాబాద్ తో సహా అన్ని జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా యాజమాన్యం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఈ బస్సులను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన జేబీఎం సంస్థను ఈ సందర్భంగా అభినందించారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి 300 రోజుల్లో మహిళలకు 92 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3123 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. కరీంనగర్ రీజియన్ పరిధిలో 2.55 కోట్ల మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుని.. రూ.100 కోట్ల వరకు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ఆర్టీసీ ఉద్యోగులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ ముని శేఖర్, సీఎంఈ వెంకన్న, కరీంనగర్ ఆర్ఎం సుచరిత, జేబీఎం ప్రతినిధి చందన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం స్పాట్ గా పాండవుల గుట్ట

- అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటాం
- పర్యటనకు ప్రత్యేక ప్యాకేజీల రూపకల్పన
- కలెక్టర్ రాహుల్ శర్మ
- ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి ట్రెక్కింగ్



**జనపదం, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా, ట్రెక్కింగ్ స్పాట్ అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పాండవుల గుట్టను సందర్శించి ట్రెక్కింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంత సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని పర్యాటకులను ఆకర్షించేలాగా ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పన, రోడ్లు, పార్కింగ్ స్థలాలు, రిసార్ట్స్ తదితర సౌకర్యాలు కల్పనతో పాటు పర్యాటకులు రాత్రి బసచేసేందుకు కాటేజీలు, తదితర సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాండవుల గుట్ట అద్భుతమైన పర్యాటక ప్రాంతమని, దీనిని అభివృద్ధి చేసేందుకు చక్కటి అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రం నుండే కాకుండా దేశ, విదేశాల నుంచి అత్యధికంగా పర్యాటకులను ఆకర్షించడానికి తద్వారా ఈ ప్రాతం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి జరగడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయనని అన్నారు. పాండవుల గుట్ట చారిత్రక ప్రాముఖ్యత ఉన్న ప్రాంతం కాబట్టి రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేస్తామని, అలాగే సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్సవాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంత పర్యాటక ఆకర్షణను పెంచడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చే విధంగా పాండవుల గుట్ట పర్యటనకు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించడానికి ప్రతిపాదనలు తయారుకు ప్రతి పాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. సందర్శించిన పర్యాటకులు గుర్తుగా తీసుకెళ్లడానికి స్మారక వస్తువులు, స్థానిక హస్తకళలు అందించే స్టోర్లు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్, ఆర్డీవో మంగీలాల్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా బీజేపీ..

- పేదల ఇండ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?
- ప్రజల ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటాం
- తెగించి కొట్లాడేందుకు సిద్ధం
- మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లపై హైడ్రా దాడులు
- కేంద్రమంత్రి బండి సంజయ్



**జనపదం, నాంపల్లి :** ప్రజలకు అండగా బీజేపీ ఉంటుందని, వారి ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. హైడ్రా దాడులపై ప్రభుత్వం పునఃసమీక్షించుకోకపోతే బీజేపీ తెగించి కొట్లాడేందుకు సి ద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. పేదల ఇండ్లపై హైడ్రా బుల్డోజర్లు దిగాలంటే, ముందు బీజేపీ కార్యకర్తలను తాకాలని, అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉన్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా పేదల ఇండ్లు కూల్చే ముందు దానికి సిద్ధం కావాలని ఆయన సవాల్ విసిరారు. ఈ విషయంలో ఎందైకైనా తెగించి కొట్లాడేందుకు సిద్ధంగా ఉన్నా మటని ఆయన స్పష్టం చేశారు. ఆ దివారం హైదరాబాద్ బర్కత్ పురలోని బీజేపీ సిటీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన సేవా పక్వాడ ఫొటో ఎగ్జిబిషన్ ను ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అ ధ్యక్షులు గౌతమ్ రావుతో కలిసి కేం ద్రమంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీ డియాతో మాట్లాడుతూ.. తెలంగాణ లో జరుగుతున్న హైడ్రా దాడుల విషయంలో రేవంత్ సర్కార్ తీరు డామిట్ కథ అడ్డం తిరిగినట్లు గా ఉందని విమర్శించారు. పెద్దలు అక్రమించిన భవనాలను కూలగొడతారని తాము మొదట భావించామని, అయితే పేదల ఇండ్లను కూలుస్తున్నారని ఆయన మండిపడ్డారు. అన్ని అనుమతులు తీసుకుని, బ్యాంకు రుణాలు తీసు కుని ఇండ్లు కట్టుకుంటే.. వాటిని కూ ల్చడం ఎంత వరకు న్యాయమని ప్ర శ్నించారు. కాంగ్రెస్ తీరువల్ల హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిన్నదని, తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా చతికిలపడిందన్నారు. దీనిపై ఆలోచించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించడం సరికాదని, దీనిని బీజేపీ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. పేదల ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రా జ్యమా అని ఆయన ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చేస్తోందని ఆయన మండిపడ్డారు. అందుకే పేదలకు అండగా ఉండటానికి, ప్రజల ఆస్తులు కాపాడటానికి బీజేపీ తెగించి కొట్లాడేందుకు సిద్ధమైందన్నారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామన్నారు.

# ప్రకాశ్ కారత్‌కు సీపీఎం పగ్గాలు..!



**జనపదం, ఢిల్లీ:** అతి వాద నేత ప్రకాశ్ కారత్‌కు సీపీఎం పగ్గాలు తిగిరి అప్పగించినట్లు తెలుస్తున్నది. ఇటీవల సీపీఎం ప్రధాన కార్యదర్శిగా సీతారాం ఏచూరి అనారోగ్యంతో మరణించడంతో ఆ పదవికి నేతను ఎన్నుకోవాల్సి వచ్చింది. సాధారణంగా సీపీఎంలో మూడేండ్లకోసారి జరిగే పార్టీ జాతీయ మహాసభలో ప్రధాన కార్యదర్శిని ఎన్నుకుంటారు. వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరిగే పార్టీ మహాసభలో పూర్తిస్థాయి ప్రధాన కార్యదర్శిని ఎన్నుకునే వరకూ పార్టీకి సారధ్యం వహించాల్సిందిగా సీపీఎం పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ ప్రకాశ్ కారత్ ను కోరినట్లు తెలుస్తున్నది. శుక్ర, శనివారాల్లో సీపీఎం పోలిట్ బ్యూరో, ఆదివారం కేంద్ర కమిటీ సమావేశం జరిగాయి. ప్రస్తుతానికి ఎటువంటి మార్పుల్లేవని సీపీఎం వర్గాలు తెలిపాయి. లౌకిక శక్తులను ఏకం చేయడానికి అనుసరించాల్సిన వ్యూహంపై తాము పోలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ సమావేశాల్లో చర్చించామని చెప్పారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న హర్యానాలో ఇండియా కూటమిలో భాగంగా పోటీ చేస్తోంది. త్వరలో జరిగే మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

# రీల్స్ పిచ్చి..


- సైన్‌బోర్డును పట్టుకుని పుల్అప్స్..
- రంగంలోకి దిగిన పోలీసులు




**జనపదం, బ్యూరో:** సోషల్ మీడియా రీల్స్ కోసం ఒక వ్యక్తి ప్రమాదకరంగా స్టంట్ చేశాడు. జాతీయ రహదారిలోని సైన్‌బోర్డును పట్టుకుని పుల్అప్స్ తీశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీసులు స్పందించారు. ఆ వ్యక్తిపై చర్యలకు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అమేథీ సమీపంలోని జాతీయ రహదారి 931లో పది మీటర్ల ఎత్తులో ఉన్న సైన్‌బోర్డ్‌పైకి ఇద్దరు వ్యక్తులు ఎక్కారు. ఒక వ్యక్తి ఆ బోర్డును పట్టుకుని కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా పుల్అప్స్ తీశాడు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. అమేథీ పోలీసులు దీనిపై స్పందించారు. ఈ వీడియోపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిలోని సైన్‌బోర్డును పట్టుకుని ప్రమాదకంగా వేలాడుతూ స్టంట్ చేసిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# కాంగ్రెస్‌వి అలవికాని హామీలు

- ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది..
- నేడు ధర్నాచౌక్ వద్ద రైతు హామీల సాధన దీక్ష
- బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**జనపదం, నాంపల్లి :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం అలవికాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి న హామీలను అమలు చేయాలని డి మాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల పాటు రైతు హామీల సాధన దీక్ష చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ దీక్షలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొంటార ని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా తో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబులతో కలిసి మ హేశ్వర్ రెడ్డి మాట్లాడారు. మోసపూరితమైన మాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అరాచకమైన పాలన చేస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తోన్న ఈ దీక్షలో రాష్ట్ర నలుమూలల నుంచి బీజేపీ శ్రేణులు, రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలబ డి, ప్రజాగొంతుకై బీజేపీ ఎల్లప్పుడు పని చేస్తోందన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు సోనియా, రాహుల్, ప్రియంకా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తీ సుకొస్తామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి రాష్ట్రంలో 17వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని ఒక ప్రకటన చేశారని ఆయన గుర్తు చేశారు. అయితే, ఇప్పటివరకు ఎంత రుణమాఫీ అయిందనేది లెక్కలు కూడా అధికారుల వద్ద లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తామంతా ఐక్యమై సర్కారు మెడలు వంచే ఆందోళన చేస్తేనే రుణమాఫీ అవుతుందని ఇందిరాపార్క్ దగ్గర చేస్తున్న దీక్ష చేపడుతున్నామని ఎంపీ ఈటల తెలిపారు.

# భయం.. భయంగా భాగిర్తిపేట..

**పిచ్చికుక్క దాడిలో 30 మందికి గాయాలు**
**ఆందోళనలో గ్రామస్తులు..**
**అధికారులు స్పందించాలని వేడుకోలు..**

జనపదం, భూపాలపల్లి : పిచ్చికుక్క దాడిలో ముప్పై మందికి పైగా గాయపడ్డారు. రేగొండ మండలం భగీర్తి పేట గ్రామంలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆదివారం పిచ్చికుక్కలు దాడి చేయగా గ్రామానికి చెందిన ముప్పై మంది గాయపడ్డారు. కాళ్లు చేతులపై గాట్లు పడ్డాయి. గాయ పడిన వారు రేగొండ, పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల నుంచి పిచ్చి కుక్కలు దాడిచేస్తూ ఎవరు ఎదురు వచ్చిన వారిపై దాడి చేస్తూ గాయపరుస్తున్నట్టు బాధితులు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న రేగొండ 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలను పిచ్చి కుక్కల బారినుండి కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.








# 70ఏళ్లు పైబడిన వారికి 'ఆయుష్మాన్'

**నమోదుకు కేంద్రం చర్యలు..**
**రాష్ట్రానికి ఆదేశాలు జారీ**

జనపదం, ఢిల్లీ: 70 ఏండ్లు, అంతకంటే పైబడిన వయస్సు ఉన్న వారికి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం అమలు దిశగా కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ పథకం అమలుకు అర్హులైన వృద్ధుల పేర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర ఆరోగ్యశాఖ కోరింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ అదనపు కార్యదర్శి ఎల్ఎస్ చాంగ్సన్ లేఖలు రాశారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కింద లబ్ధి పొందాలని భావించే సీనియర్ సిటిజన్ల పేర్ల నమోదు కోసం కేంద్ర ఆరోగ్యశాఖ 'ఆయుష్మాన్ మొబైల్ యాప్', వెబ్ సైట్‌లో Beneficiary.nha.gov.in అనే విభాగం ఏర్పాటు చేసింది. వీటిల్లో పేర్లు నమోదు చేసుకున్న అర్హులందరికీ ప్రత్యేకంగా ఆయుష్మాన్ కార్డులు జారీ చేస్తామని తెలిపింది. త్వరలో అమలు కానున్న ఈ పథకంలో అర్హుల నమోదు ప్రక్రియ నిత్యం జరుగుతుంది. ఇప్పటికే ఏబీ పీఎంజేఏవై పథకం కింద లబ్ధి పొందుతున్న ఫ్యామిలీలతోపాటు ఈ పథకం కింద లేని వారికీ వర్తిస్తుంది. 70 ఏండ్ల వయస్సు ఉండటమే ఈ పథకంలో పేరు నమోదుకు అర్హత అని పేర్కొంది. ఇతర బీమా పథకాల్లో లబ్ధిదారులుగా ఉన్న వారు కూడా దీంతో లబ్ధి పొందొచ్చు.






# బుర్ర తక్కువ పనులే..?

- బతుకులు ఆగం.. రేవంత్ దసరా బొనాంజా..
- మొన్నటి దాకా హైడ్రా ... ఇప్పుడు మూసీ ప్రక్షాళన
- బుల్డోజర్ల రాజ్యంపై సామాన్యులు, మధ్యతరగతి కన్నెర్ర
- ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొని రోడ్డున పడేస్తారా అని ఆగ్రహం..
- నెల నెలా ఈఎంఐలు ఎవరు కడతారు..?
- పర్మిషన్లు ఇస్తేనే కట్టుకున్నం... ఇప్పుడు అక్రమం ఎట్లయింది..?
- బుర్ర తక్కువ పనులు చేస్తున్నారంటూ జనం ఫైర్

**జనపదం, హైదరాబాద్ :** ఒకరు రిటైర్మెంట్ డబ్బులతో ఇల్లు కట్టుకుంటే... మరొకరు కూలీ నాలీ చేసి పైసా పైసా కూడబెట్టి కట్టుకున్నరు... ఇంకొకరు బ్యాంక్ లోన్ తీసుకొని... రోజూ తిన్నా తినకున్నా... నెల నెలా కిస్తీలు కట్టుకుంటూ బతుకుతున్నారు. అన్ని పర్మిషన్లు తీసుకొని 20 యేళ్ళ క్రితం కట్టుకున్న ఇళ్ళు కూడా అక్రమ నిర్మాణాలు అయ్యాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనాలోచిత చర్యలతో హైదరాబాద్ లో సామాన్యులు, మధ్యతరగతి జనం రాత్రికి రాత్రే నిలువ నీడ లేకుండా రోడ్డున పడుతున్నారు. చెరువుల కబ్జాల తొలగింపు, మూసీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వ అండతో అధికారులు... సామాన్యులు, మధ్యతరగతి గుండెల్లో గునపాలు గుచ్చుతున్నారు. ఉత్తర భారతదేశంలో కనిపిస్తున్న బుల్డోజర్ పాలన... ఇప్పుడు తెలంగాణలోనూ కనిపిస్తోందని జనం ఆవేదన చెందుతున్నారు. దిక్కుతోచని స్థితిలో... ప్రతిపక్ష నేతల ఇళ్ళు, ఆఫీసులకు న్యాయం చేయాలని క్యూలు కడుతున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ లో చెరువులు, కుంటలు పెద్ద సంఖ్యలోనే ఉన్నాయి. నగరం అభివృద్ధి చెందుతున్న కొద్దీ వాటి విస్తీర్ణం కుంచించుకుపోయింది. అందుక్కారణం... రియల్టర్ల ధన దాహం... పొలిటికల్ లీడర్ల అధికార దాహమే

**ప్రధాన కారణం...**
గ్రామాల్లో పనుల్లేక లక్షల మంది జనం పొట్ట చేత పట్టుకొని హైదరాబాద్ మహానగరానికి బతుకుదెరువు కోసం వచ్చారు. మధ్యతరగతి జనం చిన్న చిన్న ఉద్యోగాల్లో స్థిరపడితే.... సామాన్య జనం కూలీ నాలీ చేసుకుంటూ బతుకుతున్నారు. మిడిల్ క్లాస్ కి జీవితంలో ఎప్పటికైనా సొంతిల్లు ఉండాలనేది కల... అందుకోసం... ఓ పూట తిన్నా తినకున్నా... పైసా పైసా పోగేసి... బ్యాంకుల దగ్గర హౌసింగ్ లోన్స్ తీసుకొని ఇళ్ళు కొనుక్కున్నారు. నెల నెలా ఈఎంఐల రూపంలో బ్యాంకులకు తిరిగి చెల్లిస్తున్నారు. ఇక సామాన్య జనం అయితే మూసీ పరివాహక ప్రాంతంలో గుడిసెలు వేసుకొని బతుకుతున్నారు.. వీళ్ళల్లో కూడా కొందరు అప్పో, సొప్పో చేసి టిక్కీ ఇళ్ళు కట్టుకున్నారు. ఈ ఇళ్ళకు అధికారులు పర్మిషన్లు కూడా ఇచ్చారు. రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. జనం నెలా నెలా జీహెచ్ఎంసీ, గ్రామపంచాయతీలకు పన్నులు కూడా కడుతున్నారు.



**అప్పుడు కళ్ళు మూసుకున్నారా ?**
అధికారులు ఇళ్ళు కట్టుకోడానికి పర్మిషన్లు ఇచ్చి... రోడ్లు, కరెంట్ సౌకర్యం కల్పిచండంతో బ్యాంకులు కూడా కళ్ళు మూసుకొని లోన్లు మంజూరు చేశాయి. ప్రైవేట్ బ్యాంకులు వడ్డీలకు, టార్గెట్లకు కుక్కుర్తి పడి ఇచ్చాయి అనుకున్నా... స్టేట్ బ్యాంక్, ఎల్ఐసీ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు కూడా ఇంటి రుణాలు ఇచ్చాయి. తాము కట్టుకున్న ఇళ్ళు అక్రమమో, సక్రమమో పేదలు, మధ్యతరగతి జనానికి తెలియదు... అధికారులు అనుమతి పత్రాలే వాళ్ళకి లెక్క. అప్పుడు డబ్బులకు కక్కుర్తి పడో... పొలిటికల్ లీడర్ల మెహర్బానీ కోసం పర్మిషన్లు ఇచ్చిన అధికారులు... కోట్లు కోట్లు కూడబెట్టుకొని మేడలు, మిద్దెలు కట్టుకున్నారు. రాజవైభోగం అనుభవిస్తున్నారు. ఇలా అధికారులు అడ్డగోలు పర్మిషన్లు ఇచ్చినప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. అప్పుడు నిద్రపోయిన సర్కార్ ఇప్పుడు మేలుకొందా ? అప్పుడు అనుమతులు ఇచ్చాం... ఇప్పుడు రద్దు చేస్తామని అని అధికారులు ప్రెస్ మీట్ లు పెట్టి చెబుతుండటాన్ని ఎలా అర్థం చేసుకోవచ్చని జనం ప్రశ్నిస్తున్నారు.

**సర్వే లేదు... పునరావాసం లేదు !**
హైదరాబాద్ మహానగరంలో చెరువుల బఫర్ జోన్లు, ఫుల్ ట్యాంక్ లెవల్ ఏరియాల్లో కట్టుకున్న ఇళ్ళపై ప్రభుత్వం ఇప్పటి దాకా ఎలాంటి సర్వే చేపట్టలేదు. ఇలా ఆక్రమణదారుల్లో రియల్టర్లు, బడా బాబులు ఎంతమంది ఉన్నారు... మధ్యతరగతి, సామాన్య జనం ఎంత మంది ఉన్నారో లెక్కపెట్టలేదు. అటు మూసీ సుందరీకరణ పనులు కూడా ఇప్పుడే చేపట్టి జనాన్ని గందరగోళంలో పడేసింది రేవంత్ రెడ్డి సర్కార్. పేదలు, మధ్యతరగతి జనం ఇళ్ళు అక్రమం అయినప్పుడు... వాటిని కూలగొట్టేముందు... వాళ్ళకి ఖచ్చితంగా పునరావాసం కల్పించాలి. కానీ అలాంటి చర్యలేవీ లేకుండా రాత్రికి రాత్రే ఎలా రోడ్డున పడేస్తారని ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. హైడ్రా, మూసీ బాధితులు పెద్ద సంఖ్యలో తెలంగాణ భవన్ కి క్యూ కడుతున్నారు. బీఆర్ఎస్ నేతలతో పాటు అటు బీజేపీ లీడర్లనీ ఆశ్రయిస్తున్నారు.

**తమ్ముడికి 45 రోజులు... పేదలకు రాత్రికి రాత్రే**
సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడి అక్రమ నివాసం ఖాళీ చేయడానికి 45 రోజుల టైమ్ ఇచ్చిన అధికారులు... పేదలు, మధ్యతరగతికి కనీసం మాట మాత్రమైనా చెప్పకుండా రాత్రికి రాత్రే బుల్డోజర్లు తెచ్చి ఇళ్ళను కూల్చడమేంటన్న విమర్శలు వస్తున్నాయి. మాది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్... ఇప్పుడు ఏం సమాధానం చెబుతుంది. అభివృద్ధి పనులను ఎవరూ అడ్డుకోరు. కానీ ఇప్పుడు మూసీ ఏరియాలో నివాసం ఉంటున్న లక్షల మందికి ఎలాంటి షెల్టర్స్ కల్పించకుండా... ఉన్నట్టుండి కూల్చివేస్తే మహిళలు, పిల్లలు ఎక్కడి తలదాచుకోవాలి. ముందస్తు ప్రణాళిక లేకుండా... ఎందుకింత హడావిడిగా కూల్చివేతలు చేపట్టాలి ? ఫాంహౌజ్ లు, గెస్ట్ హౌజ్ లు కూల్చివేస్తే తప్పు లేదు... కానీ మధ్యతరగతి, సామాన్య జనం రక్తం ధారపోసి... చెమటోడ్చి కట్టుకున్న కలల ఇళ్ళను అర్ధంతరంగా కూల్చి వేయడం ఎంత వరకు కరెక్ట్ ?



**రేవంత్ ఇమేజ్ డ్యామేజ్...**
**రంగంలోకి కాంగ్రెస్ అధిష్టానం?**

చెరువుల ఆక్రమణదారులపై హైడ్రా బుల్డోజర్లు దింపినప్పుడు సామాన్యుల నుంచి ప్రతి ఒక్కరూ సీఎం రేవంత్ రెడ్డి పనితీరును మెచ్చుకున్నారు. దశాబ్దాలుగా హైదరాబాద్ మహానగరంలో వరదలతో ఇబ్బంది జనం... చెరువులు, కుంటల ఆక్రమణలు తొలగిస్తే ఫ్లడ్ నుంచి రిలీఫ్ దొరుకుతుందని ఆశించారు. మొదట్లో పెద్దల ఫాం హౌజ్ లు, బంగ్లాల మీదకు వెళ్ళిన బుల్డోజర్లు ఇప్పుడు తమ మీదకు వస్తాయని సామాన్యులు ఊహించలేకపోయారు. యేళ్ళతరబడిగా నివాసం ఉంటున్న ఇళ్ళను ఇప్పుడు కూల్చేస్తుండటంతో తిరగబడుతున్నారు. మొన్నటిదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పొగిడిన జనమే ఇప్పుడు తిరగబడే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితి బీఆర్ఎస్, బీజేపీకి అనుకూలంగా మారుతోంది. ఉత్తర ప్రదేశ్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో బీజేపీ బుల్డోజర్ పాలన వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ... ఇప్పుడు తెలంగాణ గురించి ఏం చెబుతారని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ప్రశ్నిస్తున్నారు. దాంతో ఏఐసీసీ పెద్దలు రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. పీసీసీని రిపోర్ట్ కోరినట్టు సమాచారం. కాస్త దూకుడు తగ్గించాలని ఢిల్లీ పెద్దలు సూచించినట్టు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. తాము తెలంగాణను నిర్మించే పార్టీ అయితే... కాంగ్రెస్ కూల్చే పార్టీ అంటూ గులాబీ లీడర్లు చేస్తున్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారో చూడాలి.



## నేడు డిప్యూటీ సీఎంగా స్టాలిన్ ప్రమాణ స్వీకారం...

**జనపదం, బ్యూరో:** తమిళనాడు కేబినెట్ పునర్వ్యవస్థీకరణ సోమవారం జరగనుంది. అందరూ ఊహించిన విధంగానే డీఎంకే అధినేత స్టాలిన్ తన తనయుడు ఉదయనిధికి డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించనున్నారు. ఇప్పటికే మంత్రివర్గం కూర్పుపై స్టాలిన్ గవర్నర్‌కు లేఖ రాశారు. సోమవారం జరిగే కార్యక్రమంలో గవర్నర్ ప్రమాణం చేయించనున్నారు. కేబినెట్‌లోని ముగ్గురు మంత్రులను పక్కనపెట్టారు. వారి స్థానంలో నలుగురిని మంత్రులుగా తీసుకోనున్నారు. ఇందులో ఇద్దరు కొత్త ముఖాలకు చోటు కల్పించారు. డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్ ప్రమాణం స్వీకారం చేయనున్నారు. మంత్రులుగా ఉన్న సెంజీ మస్తాన్, మనో తంగరాజ్, రామచంద్రన్‌లను తొలగించగా.. చెహియాన్, రాజేంద్రన్‌కు కొత్తగా బాధ్యతలు అప్పగించనున్నారు.

# పితలాటకం..?

**(మొదటిపేజీ తరువాయి)** చేయించేందుకు ప్లాన్ చేసింది. పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇళ్లు నిర్మించారంటూ హైడ్రా అధికారులు ఆర్ బి ఎక్స్ మార్క్ వేయడం ప్రారంభించారు. దీంతో సామాన్య, మధ్యతరగతి జనంలో ఒకటే అలజడి. వీకెండ్స్ వచ్చాయంటే చాలు ఏ ఇంటికి మార్కు వేస్తారో, ఎప్పుడు రోడ్డుకు ఈడుస్తారో అని భయపడిపోయారు. వందేళ్లు జీవించాలని మిత్తీలకు డబ్బులు తెచ్చి కట్టుకున్న కలల సౌధాలను కూల్చేస్తామని అధికారులు హెచ్చరించడంతో నిలువెల్లా వణికిపోయారు. కొందరు బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ తెలంగాణ భవన్ కు వెళ్లి తమకు అండగా నిలబడాలని వేడుకున్నారు. మరికొందరు స్థానిక ఎమ్మెల్యేలు, బీజేపీ లీడర్లను ఆశ్రయించారు.

**ఒక్కొక్కరిది ఒక్కో కథ...**
ఒకరు రిటైర్మెంట్ డబ్బులతో ఇల్లు కట్టుకుంటే... మరొకరు కూలీ నాలీ చేసి పైసా పైసా కూడబెట్టి కట్టుకున్నరు... ఇంకొకరు బ్యాంక్ లోన్ తీసుకొని... రోజూ తిన్నా తినకున్నా... నెల నెలా కిస్తీలు కట్టుకుంటూ బతుకుతున్నారు. అన్ని పర్మిషన్లు తీసుకొని 20 యేళ్ళ క్రితం నిర్మించిన ఇళ్ళు ఇప్పుడు అక్రమ నిర్మాణాలు ఎలా అయ్యాయని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తిరగబడ్డారు. ఉత్తర భారతదేశంలో కనిపిస్తున్న బుల్డోజర్ పాలన... ఇప్పుడు తెలంగాణలోనూ కనిపిస్తోందని జనం ఆవేదన చెందుతున్నారు.

**హరీశ్ ధైర్యంతో జనం ముందడుగు..**
మూసీ పరివాహక బాధితులు పెద్దసంఖ్యలో తెలంగాణ భవన్ కు క్యూ కట్టడంతో వాళ్ళ గోసను దగ్గరుండి విన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. పేదల హృదయ వేదనపై హరీశ్ రావుతో పాటు సబితా ఇంద్రారెడ్డి కంటతడి పెట్టారు. మూసీ ఏరియాలో పేదల ఇళ్ళను కూల్చడానికి వస్తే... బుల్డోజర్ల ముందు అడ్డంగా పడుకుంటామని హరీశ్ రావు హెచ్చరించారు. ఆదివారం నాడు తమ పార్టీ ఎమ్మెల్యేలతో కలసి హైదర్‌షాకోట్‌లో ఇండ్లను పరిశీలించారు. బాధితులకు భరోసా కల్పించారు. మీకు ఏ ఇబ్బంది వచ్చినా... తెలంగాణ భవన్‌కు రండి. 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయ్. అర్ధరాత్రి వచ్చినా.. మీకు ఆశ్రయమిస్తామని ఇండ్ల బాధితులకు హరీశ్ హామీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డి.. నీ ప్రభుత్వ జీవిత కాలం ఐదేండ్లు మాత్రమే.. కానీ నువ్వు కూలగొట్టే పేదల ఇండ్లు జీవిత కాలమని గుర్తుపెట్టుకో అని హెచ్చరించారు హరీశ్. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల ఉసురు పోసుకోకు... మొద్దు నిద్ర పోతున్న రేవంత్ ను తట్టి లేపేందుకే మేమంతా మీ ముందుకొచ్చినమని హైదర్ షా కోట బాధితులకు హరీశ్ రావు భరోసా ఇచ్చారు. . జనమంతా ధైర్యంగా ఉండాలని... బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ తెలంగాణ భవన్ లో 24 గంటలూ అందుబాటులో ఉంటుందనీ... పేదలకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. అటు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు బీజేపీ నేతలు కూడా ఆందోళనకు సిద్ధమవడంతో ఎట్టకేలకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

**స్వచ్ఛంద తరలింపుపై నజర్..**
మూసీ పరివాహక ప్రాంతంలో జనాన్ని బలవంతంగా ఖాళీ చేస్తే మొదటికే మోసం వస్తుందని గ్రహించింది ప్రభుత్వం. అందుకే స్వచ్ఛంధంగా అక్కడి నుంచి తరలి వెళ్ళే వారిపై దృష్టి పెట్టింది. అలా వెళ్ళే వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయిస్తామని చెబుతున్నారు అధికారులు. నిర్వాసితులకు ప్రభుత్వం తరపున ఉపాధి, సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇస్తున్నారు. ఇళ్ళు ఖాళీ చేసే వారి సామాగ్రిని ప్రభుత్వ ఖర్చుతో తరలించాలని అధికారులు నిర్ణయించారు. పిల్లల చదువులకు ఇబ్బంది కలగకుండా... నిర్వాసిత ప్రదేశాల్లో ఉన్న సర్కారీ బడుల్లో ప్రవేశాలు కల్పిస్తామంటున్నారు. అవసరమైతే గురుకులాల్లో చేరుస్తామని కూడా అధికారులు హామీ ఇస్తున్నారు. మొత్తానికి బాధితులు, ప్రతిపక్షాల పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ మూసీ ఏరియాలో రెడ్ మార్క్ కి తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పెట్టినట్టు అర్థమవుతోంది.



# రేవంత్‌వి పిల్లిగంతులు

**40శాతం మంది రైతులకే రుణమాఫీ**
**ఎంపీ ఈటల రాజేందర్**
**నేడు బీజేపీ రైతు దీక్ష**

**జనపదం, సిటీ బ్యూరో:** సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయలేక పిల్లి గంతులు వేస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. రాష్ట్రంలో 35 నుంచి 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని ఆయన తెలిపారు. ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీ కాలేదని మేడ్చల్‌లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున బీజేపీ దీక్ష చేపట్టబోతుందని పేర్కొన్నారు. రుణమాఫీ కాని రైతులందరూ రైతు దీక్షకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు రైతుబంధు, రైతు బీమా, రైతు బోనస్ వస్తాయనే నమ్మకం లేకుండాపోయిందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అరాచక ప్రభుత్వంతో రైతులకు అన్యాయం జరుగుతోందని, రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేస్తున్నామన్నారు.

# గూడు - గోడు

**హరీశ్ కాన్వాయ్ ఆపిన మహిళ..**
**బీఆర్ఎస్ పేదలకు న్యాయం చేస్తుంది..**

రాజేంద్రనగర్ సన్‌సిటీ ప్రాంతంలో వెళ్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు కాన్వాయ్ ని ఓ మహిళ ఆపి తన గొడు వెల్లబోసుకుంది. అధికారులు తమ ఇల్లు కూలగొడుతున్నారని.. వచ్చి చూడాలని ఆమె కోరారు. హరీశ్ ను తమ అపార్ట్ మెంట్ లోకి తీసుకువెళ్లి గోడు వెళ్లబోసుకున్నారు. మధు పార్క్ అపార్ట్ మెంట్ లో 250 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ సందర్భంగా బాధితులకు హరీశ్ రావు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ నిర్ణయాల వల్ల హైదరాబాదులో లక్షల మంది శని, ఆది వారాలు వస్తే నిద్రపోని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ఇల్లు కూల్చేందుకు ఎప్పుడు వస్తారో అనుకుంటూ నిద్రలేని రాత్రుళ్ళు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో జిల్లాలో మెడికల్ కాలేజీ కట్టారని, కాళేశ్వరం నిర్మించారని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప.. కట్టడం తెల్వదు... పేదల బతుకులు కూలుస్తున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్.. నీ ఐదేళ్ల ప్రభుత్వంలో... పేదల వందేళ్ల ఇంటి కలను కూల్చే హక్కు ఎవరిచ్చారని హరీశ్ ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చకుండా... మేనిఫెస్టోలో పెట్టని ఇళ్ళు కూల్చే పని పెట్టుకున్నాడని హరీశ్ ఆరోపించారు. బీఆర్ఎస్ సొంత డబ్బులు ఖర్చు పెట్టి కోర్టు ద్వారా పేదలకు న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు.



# తుగ్లక్.. రేవంత్..

**(మొదటిపేజీ తరువాయి)** తదనంతరం మూసీ ప్రాంతవాసులు నిర్వహించిన ధర్నాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, "ధైర్యంగా ఉండండి. ఆత్మవిశ్వాసం కోల్పోవద్దు. రేవంత్ ప్రభుత్వం మీ ఇళ్లు ముట్టుకోకుండా మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బుల్‌డోజర్లు వచ్చినా, జేసీబీలు వచ్చినా, ముందు మిమ్మల్ని దాటి రావాలన్నారు. 1908లో వరదలొచ్చిన నిజాం రాజు నగరంలో ఇళ్లు కూలగొట్టలేదని, కానీ రేవంత్ నిజాం కంటే దారుణంగా వ్యవహరిస్తున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు ఇబ్బంది వస్తే, తెలంగాణ భవన్‌కు రండి, మీకోసం 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయన్నారు. అర్ధరాత్రి వచ్చినా మీకు ఆశ్రయమిస్తామన్నారు.

**నువ్వుండేది ఐదేండ్లే..**
ఈ సందర్భంగా బలిసినోళ్ల ఇళ్ళు దగ్గరుండి కట్టిస్తున్నావ్.. పేదల ఇండ్లకు మాత్రం కూలగొడుతున్నావ్.. రేవంత్‌రెడ్డి.. నీ ప్రభుత్వ జీవిత కాలం ఐదేండ్లు మాత్రమే.. కానీ నువ్వు కూల గొట్టే పేదల ఇండ్లు జీవిత కాలమని గుర్తుపెట్టుకో అని హరీష్ హెచ్చరించారు. హైడ్రా పుణ్యామా అని ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇంకా మీ తప్పులకు ఎంత మంది పేదలు బలి కావాలని ప్రశ్నించారు. మీ బాధలు వింటుంటే.. మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి గుండె కూడా కరిగిపోతుంది.. కానీ, రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో నాకు అర్థం కావట్లేదన్నారు. వృద్ధులకు పింఛన్లు, రైతులకు రైతుబంధు, మహిళలకు 2500 ఇవ్వు, ఉద్యోగులకు డీఏ ఇవ్వు, దానికి లేని డబ్బులు మూసీ సుందరీకరణకు లక్షా యాభై వేల కోట్లు ఎక్కడికెళ్లి వచ్చినయ్..? అని ప్రశ్నించారు.

**15 నిమిషాల్లో ఉంటా..**
బాధితులు అత్యవసరమైతే ఫోన్ చేయండని హరీష్ అన్నారు. పదిహేను నిమిషాల్లో మీ ముందుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా కళ్లు తెరిచి బాధితులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణ పనులను మానుకోవాలన్నారు. స్కూళ్లలో, హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. నీ దగ్గర పైసలు ఎక్కువుంటే ముందు వాటిని నిర్మించాలని సూచించారు. అలాగే గాంధీ ఆస్పత్రిలో గోలిలు లేవు, మందులు లేవు. ముందు అవి కొని, పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అంతేతప్ప మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల ఉసురు పోసుకోవద్దన్నారు.

**ప్రాణాలు పోతున్నా పట్టదా..?**
హైడ్రా పుణ్యామా అని ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే బాధితులందరికీ అనుమతులిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హరీశ్ రావు గుర్తు చేశారు. మీ తప్పిదాలకు పేదలకు ఎందుకు బలికావాలి ? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ పాలన అంటే పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇచ్చేదన్నారు. కానీ మీ ఇందిరమ్మ పాలనలో పేదల బతుకులు కూల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో బుల్ డోజర్ రాజ్యం నడుస్తోందన్నారు.

**బుల్డోజర్ గుర్తు పెట్టుకో..**
కాంగ్రెస్ ప్రభుత్వం హస్తం గుర్తు తీసేసి, బుల్డోజర్ గుర్తు పెట్టుకుంటే మంచిదన్నారు. రేవంత్ నీ ప్రభుత్వ జీవిత కాలం ఐదేళ్లు మాత్రమేనని కానీ నువ్వు కూలగొట్టే పేదల ఇళ్లు జీవితకాలం నాటి కళ అని అన్నారు. ఇప్పటికైనా కూల్చివేతలు ఆపి పేదలను అండగా నిలువాలని సూచించారు.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com